ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
గురువారం 28, మే 2026 www.prajajyothinews.com పేజీలు :10

# జిల్లా ఆసుపత్రిలో క్లిష్టమైన భుజం శస్త్రచికిత్స విజయవంతం

ఆర్థోపెడిక్ విభాగం వైద్యుల ప్రతిభ

..అత్యాధునిక పద్ధతిలో విరిగిన ఎముకకు ప్లేట్లు, స్క్రూల అమరిక





# కొనుగోళ్లు సాధ్యమైనంత.. త్వరగా పూర్తి చేయాలి

-రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

గంభీరావుపేట, మే -27 (ప్రజా జ్యోతి); తుది దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించాం ు.గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో బుధవారం రోజున ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఈ కేంద్రంలో ఎంత ధాన్యం సేకరించారు? ఎంత వరకు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశారు అనే వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను కలెక్టర్ ఆరా తీయగా, ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరుకుందని, తూకం వేసిన బస్తాలను మిల్లుకు వాహనాల ద్వారా తరలిస్తున్నామని కలెక్టర్ కు వివరించారు. తూకం వేసిన బస్తాలను జాప్యం చేయకుండా కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని కలెక్టర్ సూచించారు. ముందుగానే టార్పాలిన్లు సరిపడా అందుబాటులో పెట్టుకోవడం ద్వారా వర్షాలకు ధాన్యం తడవకుండా ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లుకు తరలించిన అనంతరం మిల్లులో అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. సన్న రకాల సాగుపై దృష్టి సారించా

# మంథని, గుంజపడుగు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన బిజెపి బృందం

- రైతుల గోస పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

- బిజెపి శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు



# కొనుగోళ్లపై ప్రతిపక్షాల ప్రచారాలు నమ్మొద్దు



మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

తిమ్మాపూర్ మే 27 (ప్రజాజ్యోతి) ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. కరీంనగర్ నగర పాలక సంస్థ 7వ డివిజన్ పరిధిలోని సదాశివపల్లి గ్రామంలో మహిళ సంఘాల సభ్యులకు చీరలు, గ్రామానికి చెందిన ఏడుగురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం రైతుల్లో అయోమయం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతాంగాన్ని, వ్యవసాయ రంగాన్ని ఏ మాత్రం పట్టించు

# మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్ల జీవనోపాధిపై ప్రభావం

-మహిళలకు వరంగా మారిన పథకం.. ఆటో కార్మికులకు ఆర్థిక భారంగా మారిందన్న ఆవేదన



# ఆకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తలారి రాణి నర్సింలు, కాంగ్రెస్ నాయకులు



**ముస్తాబాద్, మే-27 (ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ మండలంలో తుది దశకు చేరుకున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తలారి రాణి నర్సింలు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి అధికారులను కోరారు. బుధవారం ముస్తాబాద్ మండల కేంద్రం మరియు పోతుగల్ గ్రామంలోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు పరిశీలించారు. ఇటీవల కురిసిన ఆకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏళ్ళ బాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని విమర్శించారు. "రైతు గోస -- బీజేపీ భరోసా" అంటూ మాటలు చెప్పడం తప్ప రైతులకు సరైన మద్దతు ఇవ్వడం లేదన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారో, ట్యాబ్ ఎంట్రీలు ఎంతవరకు పూర్తయ్యాయో నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరుకుందని, తూకం వేసిన బస్తాలను మిల్లులకు తరలిస్తున్నామని నిర్వాహకులు వివరించారు. తూకం వేసిన ధాన్యాన్ని జాప్యం చేయకుండా వెంటనే మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రైతులు ముందస్తుగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవడం ద్వారా వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అలాగే రైతులు సన్న రకాల సాగుపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆత్మ కమిటీ చైర్మన్ కొండము రాజిరెడ్డి, స్థానిక తహసీల్దార్, ఎస్సై, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రామ్ రెడ్డి, ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జల రాజు, గుండెలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన కాంగ్రెస్ నేతలు



**తంగళ్ళపల్లి మే 27 (ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడి ప్రవీణ్ జెకె టోనీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆధునిక భారతదేశానికి పునాది వేసిన మహానేతగా నెహ్రూ దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొని నెహ్రూ సేవలను స్మరించుకున్నారు.

# కొనుగోళ్ళు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి

**-రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి**

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**గంభీరావుపేట, మే -27 (ప్రజా జ్యోతి);** తుది దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో బుధవారం రోజున ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఈ కేంద్రంలో ఎంత ధాన్యం సేకరించారు? ఎంత వరకు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశారు అనే వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను కలెక్టర్ ఆరా తీయగా, ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరుకుందని, తూకం వేసిన బస్తాలను మిల్లుకు వాహనాల ద్వారా తరలిస్తున్నామని కలెక్టర్ కు వివరించారు. తూకం వేసిన బస్తాలను జాప్యం చేయకుండా కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని కలెక్టర్ సూచించారు. ముందుగానే టార్పాలిన్లు సరిపడా అందుబాటులో పెట్టుకోవడం ద్వారా వర్షాలకు ధాన్యం తడవకుండా ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లుకు తరలించిన అనంతరం మిల్లులో అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. సన్న రకాల సాగుపై దృష్టి సారించాలని రైతులను కోరారు. తనిఖీలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, వ్యవసాయ అధికారిణి అఫ్జల్ బేగం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, గ్రామ సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ రాజారాం తో పాటు రైతులు తదితరులు ఉన్నారు.

# తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ లీడర్ల నిరసన



**తంగళ్ళపల్లి మే27 (ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ట్రాక్టర్‌ను తాళ్లతో లాగుతూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మాట్లాడుతూ రైతుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు.రైతుల బాగు కోరితే రాష్ట్రంలోని 8 మంది బీజేపీ ఎంపీలు ప్రధాని మోడీని కలిసి ధాన్యం కొనుగోలు,రైతుల సమస్యలపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులను నట్టేట ముంచుతూ రైతు గోస--బీజేపీ భరోసా కార్యక్రమాలు నిర్వహించడం సిగ్గుచేటని మండిపడ్డారు. దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని,పెట్రోల్--డీజిల్ ధరల పెంపుతో సామాన్య ప్రజల జీవితం మరింత భారంగా మారిందన్నారు. తెలంగాణలో రైతులు పండించిన వరి ధాన్యంలో కేంద్రం సగం మాత్రమే కొనుగోలు చేస్తోందని,ఉత్తర భారతదేశంలో గోధుమలు కొనుగోలు చేస్తూ ఇక్కడి రైతుల పట్ల వివక్ష ఎందుకని ప్రశ్నించారు.రైతులకు ఉచిత విద్యుత్ అందించింది కాంగ్రెస్ పార్టీనేనని,రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టిందీ కాంగ్రెస్ పార్టీయేనని కేకే గుర్తు చేశారు. రైతులు అధైర్యపడొద్దని,ప్రతి గింజను కొనుగోలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు రైతుల పట్ల ఒకే విధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శిస్తూ,రైతులు వారి మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ రైతుల పక్షాన నిలుస్తుందని కేకే స్పష్టం చేశారు.

# ముస్తాబాద్ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ అవగాహన సమావేశం

**ముస్తాబాద్, మే 27 ( ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఏఎంఆర్ గార్డెన్‌లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో బూత్ స్థాయి ప్రతినిధులకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బూత్ స్థాయిలో ప్రతినిధుల ప్రాముఖ్యత, ఇంటింటి సర్వే వివరాలు మరియు ఓటరు నమోదు ప్రక్రియపై వివరణ ఇచ్చారు. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియ ద్వారా ఓటరు జాబితాను సరిచేయడం, నవీకరించడం, నకిలీ ఓట్లను తొలగించడం జరుగుతుందని నాయకులు తెలిపారు. చనిపోయిన వారి ఓట్లు తొలగించడం, చిరునామా మారిన వారి వివరాలను సవరించడం, కొత్తగా అర్హులైన వారిని చేర్చడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తారని, ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, జనన ధృవీకరణ పత్రం లేదా చిరునామా రుజువులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు హక్కు ఉండకుండా చర్యలు తీసుకోవడం, పోలింగ్ కేంద్రాల పరిధిలో సరైన మ్యాపింగ్ నిర్వహించడం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు



శిలం రాజు హాజరయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్‌రెడ్డి ముఖ్య సూచనలు అందించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్, మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్, కసోడి రమేష్, మీసా స్వామి, సర్దాని నందం, చిగురు వెంకన్న, బెదుర ప్రశాంత్, వేణుగోపాల్, వరి వెంకటేష్, దీటి సత్తయ్య, సాయి, కట్ల అజయ్, దీప, కటకం మహేష్, గంగాడి బుచ్చిరెడ్డి, శశి, అజయ్, ధను, నిఖిల్, భగత్, అనిల్ శ్రీనివాస్ రెడ్డి, నవీన్, వినయ్, రాజు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్సిడీపై జీలుగ, జనుము విత్తనాల పంపిణీ



ధర్మారం,మే 27 (ప్రజాజ్యోతి న్యూస్):ధర్మారం మండలంలోని నందిమేడారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు సబ్సిడీపై జీలుగ,జనుము విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి తెలిపారు. బుధవారం రైతులకు విత్తనాలను సింగిల్ విండో నందిమేడారం చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి పంపిణీ చేశారు. జీలుగ 30 కిలోల బస్తా ధర రూ. 2453 కాగా, జనుము 40 కిలోల బస్తా ధర రూ. 3110/- అన్నారు. ఒక్కో బస్తా సుమారు 2. 20 ఎకరాల భూమికి సరిపోతుందని తెలిపారు. అవసరమైన రైతులు పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లు, డైరెక్టర్లు కుమార్,దిటి శ్రీనివాస్,నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. .

## చికోడ్ గ్రామంలో నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు



ముస్తాబాద్, మే 27( ప్రజా జ్యోతి ):రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చికోడ్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కరెడ్ల మల్లారెడ్డి కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్ హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చికోడ్ గ్రామ మాజీ ఎంపీటీసీ పడిగే ఆంజనేయులు, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ యువ నాయకులు వంగూరి దిలీప్, కొప్పు బాబు, తుమ్మనపల్లి శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో గుడాటిపల్లి వాసి మృతి,

శంకరపట్నం: మే 27(ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గుడాటిపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి కిషన్ రెడ్డి (55) వడదెబ్బతో బుధవారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కిషన్ రెడ్డి 20 తారీకు రోజున బుధవారం



మధ్యాహ్నం వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లాడు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఒక్కసారిగా స్పృహ తప్పి పడిపోయాడు. చుట్టుపక్కల రైతులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సింగిరెడ్డి కిషన్ రెడ్డి హఠాన్మరణంతో గుడాటిపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వైద్యుల సూచన: జిల్లాలో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు దాటుతున్నందున మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల వరకు బయటకు రావొద్దని, నీడ ప్రదేశంలో ఉండాలని, ఓఆర్ఎస్, మజ్జిగ, కొబ్బరినీళ్లు ఎక్కువగా తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సూచిస్తున్నారు

# మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్ల జీవనోపాధిపై ప్రభావం

### –మహిళలకు వరంగా మారిన పథకం.. ఆటో కార్మికులకు ఆర్థిక భారంగా మారిందన్న ఆవేదన



ముస్తాబాద్, మే 27 (ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబడింది. ఈ పథకం మహిళలకు ఎంతో ఉపయుక్తంగా మారినప్పటికీ, ఆటో డ్రైవర్ల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆటో కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పథకం అమలులోకి వచ్చిన తర్వాత పట్టణాలు, మండల కేంద్రాల్లో మహిళలు అధికంగా ఆర్టీసీ బస్సులను ఆశ్రయించడంతో ఆటోలకు గిరాకీ గణనీయంగా తగ్గిపోయిందని డ్రైవర్లు చెబుతున్నారు. గతంలో రోజుకు ?1500 నుంచి ?2000 వరకు ఆదాయం వచ్చేదని, ప్రస్తుతం ఇంధన ఖర్చులు పోను కనీసం ?500 కూడా మిగలడం లేదని వాపోతున్నారు. ముఖ్యంగా ఫైనాన్స్‌పై ఆటోలు కొనుగోలు చేసిన డ్రైవర్లు నెలవారీ ఈఎంఐలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబ పోషణ, పిల్లల చదువులు, ఇంటి అద్దెలు భారంగా మారడంతో అప్పులు పెరిగిపోతున్నాయని చెబుతున్నారు. కొందరు డ్రైవర్లు మానసిక ఒత్తిడికి గురవుతున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. ఆటో కార్మికులు ప్రభుత్వానికి పలు డిమాండ్లు వినిపిస్తున్నారు. ఉపాధి కోల్పోయిన డ్రైవర్లకు నెలకు 5,000 నుంచి 12,000 వరకు భృతి అందించాలని, ఆటో కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అలాగే పెండింగ్ చలాన్లు, వడ్డీలు మాఫీ చేసి ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమస్యపై స్పందించిన రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు. త్వరలోనే వారి కుటుంబాలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహిళల సాధికారత కోసం ప్రవేశపెట్టిన పథకాలు సమాజానికి మేలు చేయడమే లక్ష్యంగా ఉన్నప్పటికీ, దాని ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వర్గాల పట్ల కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవనాలను సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి

### –రాజేశ్వర్ రావు కాలనీలో ఇందిరా మహిళా శక్తి భవనాన్ని ప్రారంభించిన –జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



గంభీరావుపేట, మే 27 (ప్రజా జ్యోతి): మహిళా సంఘాల సభ్యులు తమ గ్రామాల్లో నిర్మిస్తున్న నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలను సద్వినియోగం చేసుకోవాలని, క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి, సమాజంలో జరిగే అన్ని అంశాలపై చర్చించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా గంభీరావుపేట మండలం రాజేశ్వర్ రావు కాలనీలో నూతనంగా నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవనాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర గ్రామైఖ్య సంఘం సభ్యుల వివరాలను కలెక్టర్అడిగి తెలుసుకున్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాలుగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించినప్పుడు సమాజంలో జరిగే అన్ని విషయాల పై చర్చించి, ఒకరికొకరు తమ ఆలోచనలు పంచుకోవాలని సూచించారు. తద్వారా అందరూ సమాజంలో జరుగుతున్న విషయ వాలపై కొంత మేరకు అవగాహన కలిగి ఉంటారని అన్నారు. గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు నిర్మించడానికి రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, దీనిలో భాగంగా మన జిల్లాలో ఇప్పటివరకు 113 భవనాలు నిర్మించడానికి అనుమతులు మంజూరు చేశామని, ఇప్పటివరకు 103 భవనాలు గ్రౌండింగ్ పూర్తి చేసి వివిధ దశల్లో నిర్మాణ పురోగతిలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంలో రాష్ట్ర స్థాయిలో మన జిల్లా మొదటి స్థానంలో ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో మొట్టమొదటగా రాజేశ్వర్ రావు కాలనీలో మహిళా శక్తి భవనం పూర్తి స్థాయిలో నిర్మించబడి, అందుబాటులోకి వచ్చిందని అన్నారు. వివిధ దశల్లో ఉన్న భవనాల నిర్మాణం సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేలా పర్యవేక్షణ చేస్తున్నామని పేర్కొన్నారు. మహిళా సంఘాలు అంటే కేవలం రుణాలు తీసుకోవడం, చెల్లించడం వరకు మాత్రమే పరిమితం కావద్దని, ప్రతీ విషయం సభ్యులు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ కోరారు. ప్రతీ సమావేశానికి మండల స్థాయి అధికారులను ఆహ్వానించి వారు అందించే సలహాలను స్వీకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, సర్పంచ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం బాధితులకు అండగా సర్పంచ్ శేఖర్

ఇల్లంతకుంట,మే27 (ప్రజజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పత్తికుంటపల్లి గ్రామంలో మంగళవారం కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా పలువురు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. భారీ గాలులకు కొన్ని ఇళ్ల పైకప్పులు కొట్టుకుపోవడంతో బాధిత కుటుంబాలు నిరాశ్రయులుగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న పత్తికుంటపల్లి సర్పంచ్ జుట్టు శేఖర్ మానవత్వం చాటుతూ తన స్వంత ఖర్చులతో బాధిత కుటుంబాలకు సహాయం అందించారు. బుధవారం గ్రామంలోని 5 నిరాశ్రయ కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం బ్యాగ్‌తో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జుట్టు శేఖర్ మాట్లాడుతూ, అకాల వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న




కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. బాధితులు ధైర్యంగా ఉండాలని సూచించారు, గ్రామం లో లోని పేదవారికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ మనోహర్ రెడ్డి,వార్డు సభ్యులు రాజమణి ,అభిలాష్,రవి ,పూజనరేష్,పావని,భారతి,గ్రామ సెక్రటరీ సాయి సుధ,పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోళ్ళు వేగవంతం చేయాలి

- రైతులను పట్టించుకోని చొప్పదండి ఎమ్మెల్యే
- గన్ని సంచుల కొరత నివారించాలి
- చొప్పదండి మార్కెట్ కొనుగోలు కేంద్రంలో అన్నదాతల అరిగోస
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



**చొప్పదండి ,మే 27 (ప్రజాజ్యోతి):** ఆరుగాలం కష్టించి, అనేక వ్యయ ప్రయాసాలకు ఓర్చితాము పండించిన, వరి ధాన్యం, మొక్కజొన్న పంటలను అమ్ముకునేందుకు కొనుగోలు సెంటర్కు వచ్చిన రైతులకు 20రోజులుగా నిరీక్షణ తప్పడంలేదనీ, వెంటనే కొనుగోళ్ళు వేగవంతం చేయాలని, గన్నీ సంచుల కొరత నివారించాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులోని మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ను సందర్శించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి కి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని, మార్కెట్లో మధ్య దళారుల దోపిడిని అరికట్టాలని,రైతులకు సరిపడా గన్నిసంచులు తెప్పించాలని, తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న ప్రైవేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వారం రోజుల్లో మార్కెట్లో ఉన్న దాన్యం మొక్కజొన్న పంటను పూర్తిగా కొనుగోలు చేస్తామని, రైతుల సమస్యలను పరిష్కరిస్తామని రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్ళు వేగవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ చొప్పదండి మార్కెట్ కొనుగోలు సెంటర్లో అన్నదాతలు ఇబ్బందులు పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే రైతుల సమస్యలు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అయ్యుండి కూడా రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనాడన్నారు. కొనుగోలు సెంటర్లలో పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతున్న స్థానిక శాసనసభ్యులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. వెంటనే జోక్యం చేసుకొని కొనుగోలు సెంటర్లలో సమస్యలు పరిష్కరించి రైతాంగానికి అండగా ఉండాలన్నారు. కొనుగోలు కేంద్రంలో 20 రోజులుగా రైతులు మార్కెట్లో జాగారం చేస్తున్నా, పట్టించుకునే ప్రజా ప్రతినిధులు, అధికారులు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి మొక్కజొన్న,ధాన్యం తడిసిందని, తడిసిన ధాన్యాన్ని మొక్కజొన్న పంటను ఎలాంటి కొర్రీలు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంటాలు అయిన మొక్కజొన్న ను లోడింగ్ చేయకపోవడం మూలంగా బస్తాల వద్ద రోజుల తరబడి పడి కాపులు తప్పడం లేదన్నారు. వెంటనే కొనుగోళ్ళు యుద్ధ ప్రాతిపదికన జరపాలని, తూకం వేసిన బస్తాలు అదే రోజు లిఫ్ట్ చేయాలని డిమాండ్ చేశారు. గన్ని సంచుల కొరత తీవ్రంగా ఉందని, అధికారులే రైతులను గన్నిసంచులు తెచ్చుకోవాలని చెప్తున్నారని, విధి లేని పరిస్థితిలో రైతులు గన్ని సంచులు కొనుగోలు చేస్తున్నారన్నారు. సుతిలి దారం సైతం రైతే కొనుగోలు చేసుకునే పరిస్థితి రావడం సిగ్గుచేటు అన్నారు. అధికారులకు ముందస్తు ప్రణాళికలు లేకపోవడం మూలంగా పంటను మద్దతు ధరకు అమ్ముకోవడం కోసం మార్కెట్లో అన్నదాతలు ప్రతినిత్యం అరిగోస పడుతున్నారన్నారు. ముఖ్యంగా మార్క్ పేడ్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. -ఎద్దు ఏడ్చిన ఎవుసం' -రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డది చరిత్రలో లేదన్నారు' రవాణా కోసం లారీల సమస్య తీవ్రంగా ఉందని, జిల్లా అధికారులు జోక్యం చేసుకొని లారీల కొరతను తీర్చాలన్నారు. క్వింటాల్కు 15 రూపాయలు రవాణా చార్జీల కోసం అక్రమంగా వసూలు చేస్తున్నారని అన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాల్సిన జిల్లా అధికార యంత్రాంగం, మంత్రులు, ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నట్లనీ ప్రశ్నించారు. ఒకవైపు అకాల వర్షాలు పడుతున్న కొనుగోళ్ళు వేగవంతం చేయకపోవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. మార్క్ఫెడ్ సిబ్బంది తగినంతగా లేకపోవడం మూలంగా కొనుగోళ్ళు ఆలస్యం అవుతున్నాయి అన్నారు. వెంటనే తగినంత సిబ్బందిని నియమించి కొనుగోళ్ళు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు తర్వాత రైతుల వేలిముద్రలు రాకపోవడం మూలంగా అనేక మంది రైతులు తాము పండించిన పంటను మద్దతు దరకు అమ్ముకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలిముద్రలకు ప్రత్యామ్నాయంగా ఐరిష్ తీసుకోవాలన్నారు. కొనుగోలు సెంటర్లలో సరిపడా సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఏలాంటి పైరవీలకు, రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా రైతుల పంటలను ప్రాధాన్యత క్రమంలో కొనుగోలు చేసి, కాటా వేయాలని డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధరకు, బహిరంగ మార్కెట్లో ధరకు సుమారు క్వింటాల్కు 500 నుండి600 వరకు వ్యత్యాసం ఉండడంతో మధ్య దళారులు రైతుల బలహీనతను ఆసరా చేసుకుని దోచుకుంటున్నారన్నారు. ఎప్పుడు లేని విధంగా రైతులకు నిబంధనలను విధించడం సిగ్గుచేటు అన్నారు. మొక్కజొన్న ఎకరానికి 25 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని అధికారులు చెప్తున్నారని, ఎకరానికి 30 నుండి 40 క్వింటాళ్ల పంట రైతు చేతికి వస్తుందని మిగతా పంటను ఎక్కడ అమ్ముకోవాలో అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. నిబంధనలు తొలగించి రైతు పండించిన పంట మొత్తం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు సెంటర్లలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగానే ఉందని, జిల్లా అధికారులే ప్రతినిత్యం పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా, రైతులకు అండగా ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని, పది లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే కేంద్రం కొనుగోలు చేస్తుందని, మిగతా 30 లక్షల టన్నుల బియ్యాన్ని ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటను ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో పండించిన ప్రతి పంటను కొనుగోలు చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. కొనుగోలుచేసే పాత్ర నుండి, విమర్శించే పాత్రకు రావడం బీజేపీ దివాలాకోరు రాజకీయ విధానాలకు నిదర్శనం అన్నారు. ప్రారంభంలోనే విక్రయించిన వరి ధాన్యం ,మొక్కజొన్న పంటల డబ్బులు రైతుల అకౌంట్లో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. పంట పండించుటకు పెట్టుబడులు, కౌలు, కూళ్ళు ఇవ్వాల్సి ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, మండల కన్వీనర్ గంగిపెల్లి కుమార్, మాఊరపు శ్రీనివాస్,మారంసత్తయ్య,అశోక్,గంగారం తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ కోట నిరంజన్ రెడ్డి మృతి పట్ల ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణరావు సంతాపం

సుల్తానాబాద్ మే 27 (ప్రజా జ్యోతి) ఓదెల మండలం మడక గ్రామ ఉపసర్పంచ్ కోట నిరంజన్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో ఆకాల మరణం చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు తెలిపారు. బుధవారం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి లో ఆయన నిరంజన్ రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



కాంగ్రెస్ పార్టీకి ఆయన అందించిన సేవలు మరువలేనివని, ఆయన మరణం తమకు తీరని లోటని అన్నారు. నిరంజన్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## బి ఎల్ ఎ 2 సమావేశం లో పాల్గొన్న బిజెపి నాయకులు



గంభీరావుపేట మే 27 ( ప్రజా జ్యోతి); భారతీయ జనతా పార్టీ గంభీరావు పేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో బుధవారం సర్ మరియు బి ఎల్ ఎ 2 మండల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథిగా గరిపెల్లి ప్రభాకర్ విచ్చేసి మాట్లాడుతూ కార్యకర్తలు ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించే నాయకుడు దేశాభివృద్ధి, రాష్ట్రప్రగతికి అంకితమైన దృక్పథం క్రమశిక్షణ, నిబద్ధత, సేవాభావం కలిగిన వ్యక్తిత్వం బలమైన నిర్ణయాలు తీసుకుని మార్పు అని, ఇది కేవలం గౌరవం మాత్రమే కాదు -- ఒక బాధ్యత, ఒక కర్తవ్యంగా ప్రతి కార్యకర్త తీసుకోవాలి అన్నారు. సేవ, నమ్మకం, అభివృద్ధి -- ఇదే బీజేపీ సిద్ధాంతమన్నారు. ఎన్నికల నిర్వహణలో సమన్వయం పెంచడం కోసం ఏర్పాటు చేయబడుతుంది. బి ఎల్ ఎ - 2 ముఖ్య ఉద్దేశాలు ప్రతి బూత్లో పార్టీకి ఉన్న బలహీనతలు, బలాలను గుర్తించడం ఓటర్ల జాబితాను పరిశీలించి, తప్పులు సవరించడం కొత్త ఓటర్ల నమోదు పై దృష్టి పెట్టడంకేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం బూత్ స్థాయి కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతిపక్షాల తప్పులను ప్రజల్లో బహిర్గతం చేయాలని ప్రతి కార్యకర్త తన బూత్లో కనీసం 20-30 కుటుంబాలను సంప్రదించాలికొత్త ఓటర్లను నమోదు చేయించాలి. అధ్యక్షులు రమేశ్ మాట్లాడుతూ ప్రతి నాయకుడు కార్యకర్త బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తూ, వచ్చే ఎన్నికల్లో విజయాన్ని సాధించడానికి పటిష్ట ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ప్రతి కార్యకర్త ఈ సమావేశంలో చురుకుగా పాల్గొని పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ నాయకులు నర్సింలు గణేష్ రెడ్డి జమున బండ దేవయ్య పత్తి స్వామి సర్వోత్తమ్ నాగరాజుగౌడ్ దేవేందర్ గౌడ్ రవీందర్ స్వామి సత్యం శ్రీనివాస్ చారి నర్సింలు మధు పూల్య నాయక్ మల్లేష్ గౌడ్ దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ చంద్రం యాదవ్ రాజేష్ చారి నరేష్ నాయకులు పాల్గొన్నారు.

## చెందనాపూర్‌లో మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**రామగిరి, మే 27 (ప్రజాజ్యోతి) :** మండలంలోని చెందనాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రవెల్లి పురుషోత్తం రావు తల్లి లక్ష్మికాంతమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల సాయి యాదవ్ తండ్రి మేకల చిన్న మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను బుధవారం రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన నాయకులు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య పటేల్, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, డీసీసీ కార్యదర్శి బుద్దార్థి బుచ్చయ్య పటేల్, కాంగ్రెస్ నాయకులు నడిపెల్లి రాజేశ్వర్ రావు, ముస్త్యాల శ్రీనివాస్, ఎలువాక ఓదెలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోతుకూరి అవినాష్ గౌడ్ పాల్గొన్నారు.

## బీజేవైఎం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి



కరీంనగర్ టౌన్, మే 27 (ప్రజాజ్యోతి ) భారతీయ జనతా పార్టీ యువజన విభాగం (బీజేవైఎం) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి నియమి తులయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నియామకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేసింది. బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ,కేంద్రమంత్రి బండి సంజయ్ ,జిల్లా అధ్యక్షు లు గంగాడి కృష్ణా రెడ్డి కి , తన నియమకానికి సహకరించిన జిల్లా రాష్ట్ర నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. బీజేవైఎం బలోపేతానికి కృషి చేస్తూ,రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి,నిరుద్యోగ వ్యతిరేక విధానాలను ఎండగడతూ యువత పక్షాన కొట్లాడుతానని,యువతకు బీజేవైఎం పరంగా అండగా ఉంటామన్నారు.నరెడ్ల ప్రవీణ్ రెడ్డిది స్వస్థలం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చిన్నపాపయ్య పల్లె గ్రామం.గతంలో నరెడ్ల ప్రవీణ్ రెడ్డి ఏబీవీపీ 10 సంవత్సరాలు పూర్తి సమయ కార్యకర్తగా,ఖమ్మం,వరంగల్,హైదరాబాద్ ల్లో, ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా పని చేసారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా,భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ గా,మంచిర్యాల అసెంబ్లీ ఇంచార్జ్ గా,వరంగల్ పశ్చిమ ఇంచార్జ్ గా,కరీంనగర్ అసెంబ్లీ మెంబర్షిప్ సహ ఇంచార్జ్ గా,కరీంనగర్ జిల్లా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ ఇంచార్జ్ గా పని చేసారు.

## ప్రకృతి ప్రకాష్, బ్లేస్సిలకు గవర్నర్ సంయుక్త కార్యదర్శి అభినందనలు.



కొనరావుపేట, మే .27(ప్రజా జ్యోతి) పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు కోసం కృషి చేస్తున్న ప్రకృతి ప్రకాష్, బ్లెసిలను గవర్నర్ సంయుక్త కార్యదర్శి శ్రీ శశికిరణాచారి, అభినందించారు. విత్తన బంతుల తయారీ ద్వారా గ్రీన్ కవర్ పెంపుకు వారు చేస్తున్న సేవలను ప్రశంసించారు.బుధవారం లోక్ భవన్‌లోని సుధర్మ కార్యాలయంలో కోనరావు పేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ప్రకృతి ప్రకాష్, బ్లెసిలు సంయుక్త కార్యదర్శిని కలిసి తమ కార్యకలాపాలను వివరించారు. పచ్చదనం పెంపు కోసం తాము తయారు చేసిన విత్తన బంతులను ఆయనకు చూపించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తున్న వారిని సంయుక్త కార్యదర్శి శ్రీ శశికిరణాచారి, మెమెంటో, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం, పాల్గొన్నారు.

# చొప్పదండి యువతకు నైపుణ్య కేంద్రం అవసరం

### – బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూప



చొప్పదండి, మే 27 ( ప్రజాజ్యోతి): చొప్పదండి మండలంలోని వెనుకబడిన తరగతుల (బీసీ) యువతీ, యువకులకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూప కోరారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, చొప్పదండి మండల ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల తరపున వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుంటి స్వరూప మాట్లాడుతూ చొప్పదండి మండలంలో అధిక సంఖ్యలో బీసీ సామాజిక వర్గానికి చెందిన యువత ఉన్నప్పటికీ, సరైన నైపుణ్య శిక్షణ కేంద్రాలు, ఉద్యోగ మార్గదర్శక వ్యవస్థల లేమితో వేలాది మంది నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత యువతకు కంప్యూటర్ విద్య, సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలపై శిక్షణ అందించాల్సిన అవసరం ఉందన్నారు. వినతిపత్రంలో చొప్పదండిలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో బీసీ స్కిల్ డెవలప్మెంట్, ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ సెంటర్ను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కంప్యూటర్, డిజిటల్ నైపుణ్యాలతో పాటు ఆధునిక పరిశ్రమలకు అనుగుణమైన టెక్నికల్ కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించాలని కోరారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రత్యేక స్వయం ఉపాధి కోర్సులు నిర్వహించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఉచిత కోచింగ్, యువతకు కెరీర్ గైడెన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే స్టార్టప్‌లు, చిన్న వ్యాపారాల స్థాపనపై అవగాహన సదస్సులు నిర్వహించి, నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ పథకాలను చొప్పదండి మండలంలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని తెలిపారు. వినతిపత్రంలోని అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యువజన ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల కల సాకారం

**జిల్లాలో ఒకే రోజు 2700 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**గంభీరావుపేటలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇల్లు ప్రారంభించిన కలెక్టర్**



గంభీరావుపేట, మే 27(ప్రజా జ్యోతి); రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో ఇండ్లు లేని నిరుపేదల కల సాకారమవుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో బుధవారం గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా నిర్మాణం పూర్తయిన 2700 ఇందిరమ్మ ఇండ్లను వచ్చే నెల 1 వ తేదీన గృహ ప్రవేశాలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, హౌసింగ్ ఏఈ భవ్య ,సర్పంచ్ మల్లు గారి పద్మ, తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు పండించిన ప్రతి గింజ కొంటాం .అధైర్య పడొద్దు.

### ప్రభుత్వ విప్పు చింతకుంట విజయరమణరావు రైతులకు భరోసా.



కాల్వ శ్రీరాంపూర్ మే 27 (ప్రజా జ్యోతి)రైతులు పండించిన ప్రతి వరి మొక్కజొన్న ప్రతి గింజ ప్రభుత్వం కొంటుంది రైతులు అధైర్య పడవద్దు అండగా ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వ విప్పు చింతకుంట విజయ రమణారావు రైతులకు భరోసా కల్పించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల మక్కల కొనుగోలు గోదామును ఆయన బుధవారం రోజున పరిశీలించారు .గోదాంలో చెడిపోయి ఉన్న సంచులను తొలగించి మరింత ధాన్యం నిల్వ ఉండేందుకు వీలుగా గోదామును తయారు చేయాలని సూచించారు. ధాన్యం తడవకుండా చూడాలన్నారు .రైతులకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రతిపక్షాల పార్టీల మాటలు రైతులు నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ .వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య. సర్పంచ్ బంగారు రమేష్.మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు ఉన్నారు.

# నెహ్రూ ఆశయాలు అందరికి స్ఫూర్తి దాయకం

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కరీంనగర్ టౌన్, మే 27 (ప్రజాజ్యోతి ) భారత తొలి ప్రధాని, భారతరత్న జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా బుధవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడిపల్లి సత్యం హాజరై, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌తో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అలాగే కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని సవరన్ స్ట్రీట్‌లోని పాత నెహ్రూ విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తదితరులు పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, మహాత్మా గాంధీతో కలిసి స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన నెహ్రూ దేశానికి అపార సేవలు అందించారని కొనియాడారు. స్వాతంత్ర్య సమరంలో పదేళ్లకు పైగా జైలు జీవితం గడిపి దేశ స్వేచ్ఛ కోసం అహర్నిశలు శ్రమించిన మహానేతగా ఆయనను అభివర్ణించారు. సంపన్న కుటుంబంలో జన్మించినప్పటికీ దేశ సేవ కోసం సర్వస్వం త్యాగం చేసిన మహనీయుడు నెహ్రూ అని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశ తొలి ప్రధానిగా బాధ్యతలు చేపట్టి పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశ అభివృద్ధికి పునాది వేశారని అన్నారు. బాక్రానంగల్, నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి భారీ సాగు, త్రాగునీటి ప్రాజెక్టులను నిర్మించి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని తెలిపారు. అదేవిధంగా ఐఐటిలు, ఎయిమ్స్ వంటి జాతీయ స్థాయి విద్యా, వైద్య సంస్థలను ఏర్పాటు చేసి భారత భవిష్యత్తుకు బలమైన పునాదులు వేశారని కొనియాడారు. నెహ్రూ ఆశయ సాధన కోసం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ దేశ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలమంతా నెహ్రూ చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాసేవ, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని మేడిపల్లి సత్యం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, మడుపు మోహన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, ఉప్పుల అంజనీ ప్రసాద్, సరిల్ల ప్రసాద్, వరాల నర్సింగం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, అహమ్మద్ అలీ, అబ్దుల్ రహమాన్, వంగల విద్యాసాగర్, సువీన్ యాదవ్, మూల రవీందర్ రెడ్డి, రూపు రెడ్డి శ్రీనివాసరెడ్డి, గడప శ్రీనివాస్, సరిల్ల రతన్ రాజు, నిహాల్, కంకణాల అనిల్, విక్టర్, అమీర్, ఇమ్రాన్, కుంభాల రాజు కుమార్, శిల్ప, లాయికు, సత్తినేని శ్రీకాంత్, మేకల నరసయ్య, గద్దం శ్రీరామ్, మంద మహేష్, మాజీద్ అలీ ఖాన్, వీరదేవేందర్, ఇమ్రాన్ గని తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో క్లిష్టమైన భుజం శస్త్రచికిత్స విజయవంతం

..ఆర్థోపెడిక్ విభాగం వైద్యుల ప్రతిభ

..అత్యాధునిక పద్ధతిలో విరిగిన ఎముకకు ప్లేట్లు, స్క్రూల అమరిక



పెద్దపల్లి, ప్రతినిధి మే 27 ప్రజా జ్యోతి: పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో క్లిష్టమైన భుజం శస్త్రచికిత్సను వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసింది. జిల్లా కేంద్రానికి చెందిన 50 ఏళ్ల వ్యక్తి రోడ్డు ప్రమాదంలో కుడి భుజం ఎముక విరిగి తీవ్రమైన నొప్పితో జిల్లా ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగం వైద్యులు వెంటనే స్పందించి రోగిని పరీక్షించగా, ఎముక విరిగినట్లు ఎక్స్ రే ద్వారా నిర్ధారణ అయింది. అయితే, రోగికి 120 కేజీల బరువు ఉండటం వల్ల మరియు గతంలో మత్తు ఇచ్చేందుకు చేసిన ప్రయత్నం విఫలం కావడంతో వైద్యులకు ఈ ఆపరేషన్ సవాలుగా మారింది. ఈ క్లిష్ట సమయంలో రోగి భద్రత దృష్ట్యా, అల్ట్రాసౌండ్ మెషిన్ సహాయంతో లోకల్ అనస్థీషియా బ్లాక్ ఇచ్చేందుకు నిష్ణాతులైన వైద్యుడు మహేశ్వర్ రెడ్డిని ప్రత్యేకంగా పిలిపించారు. ఆ తర్వాత సీనియర్ ఆర్థోపెడిక్ డాక్టర్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ వినయ్, డాక్టర్ మేఘనలతో కూడిన బృందం సుదీర్ఘ శ్రమతో ఓఆర్ఐఎఫ్ విత్ సీసీ స్క్రూ ప్లేటింగ్ అనే శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సలో విరిగిన ఎముక భాగాలను పూర్తిగా సరిచేసి, ప్రత్యేకమైన ప్లేట్లు, స్క్రూల సహాయంతో ఎముక కదలకుండా స్థిరపరిచారు. ఈ ప్రక్రియలో అనస్థీషియా వైద్యులు మహేశ్వర్‌రెడ్డి, భవాని, స్వాతి కీలక పాత్ర పోషించారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ఆపరేషన్‌ను విజయవంతం చేసిన వైద్య బృందాన్ని, ఓటీ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ కొండ శ్రీధర్ అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటువంటి ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉండటం పట్ల రోగి బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

# సామాజిక పెన్షన్ మంజూరు విధానంలో సాంకేతిక సమస్యలను సవరించండి

### రాష్ట్ర ప్రభుత్వానికి బిజెపి నాయకుని విన్నపం



తిమ్మాపూర్ మే 27 ( ప్రజాజ్యోతి ) :- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పథకంలో వృద్ధ దంపతుల్లో ఒకరు మరణించిన సందర్భంలో తక్షణ సహాయం అందించే విధానంలో సాంకేతిక మార్పులు చేయవలసిందిగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు, న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి రాష్ట్ర ప్రభుత్వానికి బుధవారం లెటర్ ద్వారా విన్నవించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ రకాలైన సామాజిక పెన్షన్ లకు సంబంధించి, వృద్ధులు,విధవులు, వికలాంగులు ఇతరులకు అందిస్తున్న పెన్షన్లలో జరుగుతున్న సాంకేతిక పొరపాటును ప్రభుత్వం దృష్టిలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టవలసిందిగా లెటర్ ద్వారా కోరుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా సహకార సంఘాలకు సంబంధించిన లబ్ధిదారులు ప్రతి నెలా తమ పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారు. ప్రధాన అంశం ఏమిటంటే,వృద్ధ దంపతుల్లో ఒకరు మరణించినప్పుడు, ఉదాహరణకు భర్త మరణించిన సందర్భంలో, భార్య అర్హత మేరకు తక్షణమే పెన్షన్ పొందే హక్కు కలిగి ఉంటుంది. ప్రస్తుతం భర్త ఓపీపీ వృద్ధాప్య పెన్షన్ పొందుతున్నట్లయితే, ఎంపిడివో లాగిన్ ద్వారా విడో పెన్షన్ భార్యకు మంజూరు చేయబడుతోంది. అయితే వికలాంగుల పెన్షన్,టాడి టాపర్ పెన్షన్ అలాగే ఇతర రకాల పెన్షన్లు పురుషులు పొందుతున్న ఇతర పెన్షన్లు ఎంపీడీఓ లాగిన్ ద్వారా బదిలీ కావడం లేదు. దీనివల్ల పెన్షన్ పొందే భర్త మరణించిన మహిళలకు ఏళ్ళు సంవత్సరాలు గడుస్తున్నా కూడా పెన్షన్ మంజూరు కావడం లేదు. కొత్త పెన్షన్లు మంజూరు అయ్యే వంకు, పాత పెన్షన్ బదిలీ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని అలాగే ప్రస్తుతం బదిలీ సదుపాయం కేవలం ఓపిపి పెన్షన్లకే పరిమితమై ఉండటంతో, ఇతర రకాల పెన్షన్లకు బదిలీ జరగడం లేదని లెటర్ లో పేర్కొన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు పలుమార్లు తెలియజేయబడింది. కాబట్టి భర్త చనిపోయిన మహిళలకు మంజూరు చేయబడే అన్ని రకాల పెన్షన్ల బదిలీ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించి,అర్హులైన లబ్ధిదారులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నట్లు లెటర్ లో పేర్కొన్నారు.

## వివో ఏల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతా...

### సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి...



ఎల్లారెడ్డిపేట మే 27 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నిరవధిక ధర్నా శిబిరాన్ని సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సందర్శించి ఈ సమస్యలపై మాకు అవగాహన ఉంది మీకోసం ప్రభుత్వంతో మంత్రి సీతక్కతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడుతానని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సంఘానికి హామీ ఇచ్చారు. వివో ఏ సంఘం కేకే మహేందర్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు . బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజాప్రతినిధులు కార్యకర్తలు సంఘీభావాన్ని తెలిపారు . తెలంగాణ రాష్ట్ర సేన సంఘీభావాన్ని తెలిపారు. గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ వివో ఏ సంఘం కి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు కొండ రమేష్ డాక్టర్ ఆంజనేయులు చిటి లక్ష్మణరావు టిఆర్ఎస్ నాయకులు మాజీ వరద సతీష్, కదిరే భాస్కర్ ఉమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

# ఎల్లారెడ్డిపేట అంగన్వాడీ టీచర్ పదవి విరమణ

ఎల్లారెడ్డిపేట మే 27(ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఏడో అంగన్వాడి టీచర్ మల్లారం సులోచన పదవి విరమణ చేశారు. పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచి ఎలగందుల నరసింహులు ఎమ్మార్వో సుజాత ,ఎంపీటీవో సత్తయ్య, అంగన్వాడి టీచర్లు నారాయణపూర్ ప్రభుత్వ ,ప్రధానోపాధ్యాయులు దేవరాజు, వార్డు మెంబర్లు ,బాలయ్య ,తిరుపతి, ఆయాలు అంగన్వాడీ టీచర్లు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# దేశంలోనే మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసి

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులన ప్రభుత్వం ఆదుకోవాలి.




కరీంనగర్ కలెక్టరేట్, మే 27 (ప్రజాజ్యోతి) భారతదేశంలోనే కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలిచేందుకు 1920లో మొట్టమొదటి కార్మిక సంఘంగా ఏఐటీయూసి ఆవిర్భవించిందని మాజీ ఎమ్మెల్యే,మహాసభల ఆహ్వాన సంఘం చీఫ్ ప్యాట్రన్ చాడ వెంకటరెడ్డి అన్నారు.బుధవారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏఐటీయూసి తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలను పురస్కరించుకొని ఆహ్వాన సంఘం రూపొందించిన లోగో ను ఆహ్వాన సంఘం ప్యాట్రన్ కలవేన శంకర్,ఆహ్వాన సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్, టేకుమల్ల సమ్మయ్య,కోశాధికారి కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ లతో కలిసి చాడ వెంకటరెడ్డి ఆవిష్కరించారు.

విలేకరుల సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి కార్మిక సంఘంగా ఆవిర్భవించిన ఏఐటీయూసీ భారత దేశ స్వాతంత్ర్యం కోసం కార్మిక వర్గాన్ని,ఉద్యోగ వర్గాన్ని ఐక్యం చేసి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నదని,సంఘటిత అసంఘటిత రంగాలకు చెందిన కార్మిక వర్గానికి ఆశాజ్యోతి గా నిలిచిందని శ్రమకు తగ్గ ఫలితం కావాలని,పని గంటలు తగ్గించాలని, వేతనాలు పెంచాలని, కనీస వేతనాల కోసం నాటి నుంచి నేటి వరకు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ఎంతోమంది కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపి అనేక చట్టాలు తీసుకువచ్చిన కార్మిక సంఘమఅని,చట్టాలు తీసుకురావడంతో పాటు వారి హక్కులను కూడా కాపాడిన సంఘం ఏఐటీయూసి అన్నారు. ఎన్నో ఏళ్లుగా కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను,చివరికి సమ్మె చేసే హక్కును కూడా కాలరాయడానికి బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని, నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల, కర్షకుల వ్యతిరేకిగా మారాడని, ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సంస్కరణల పేరుతో రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లుగా చేసి కార్మికులకు తీరని అన్యాయం చేశాడని విమర్శించారు. కార్మిక వర్గానికే కంచుకోటగా నిలిచే కరీంనగర్ జిల్లాలో సెప్టెంబర్ మాసంలో తెలంగాణ రాష్ట్ర ఏఐటియూసి నాలుగవ మహాసభలు జరగనున్నాయని, కార్మిక వర్గం భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకునేందుకు కరీంనగరే వేదిక అవుతుందని, ఈ మహాసభల విజయవంతం కోసం ఉమ్మడి జిల్లా కార్మిక వర్గం దాని అనుబంధ సంఘాలు చేయాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. రైతులు కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చి కోసి ధాన్యాన్ని అమ్ముకునే సమయంలో పాలక ప్రభుత్వాలు సరైన సమయానికి వాటిని కొనుగోలు చేయడం లేదని,అకాల వర్షాలకు ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉందని చాడ వెంకటరెడ్డి అన్నారు.తీవ్రమైన ఎండలు మండిపోవడం మూలంగా వంద మందికి పైన వడదెబ్బతో మృతి చెందారని, రైతులు ఎండకు ఎండుతూ వర్షానికి నాన్నుతో తీవ్రమైన అవస్థలు పడుతున్నారని, ధాన్యం కొనుగోలులో జాప్యం జరుగుతుందని గన్ని బ్యాగులు, హమాలీల కొరత ఉండడం మూలంగా ఆలస్యం అవుతుందని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలన్నారు.సమైక్య స్ఫూర్తికి విరుద్ధంగా బిజెపి ప్రభుత్వం పరిపాలిస్తుందని బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒకరకంగా, ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను ఒకరకంగా చూస్తూ వివక్షత చూపుతుందని, ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే ప్రజలపై పన్నుల భారం బిజెపి ప్రభుత్వం మోపిందని, పెట్రోల్ డీజిల్ ధరలు, వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి సామాన్యుల పై పెను భారం వేసిందని అన్నారు. కార్పొరేటు పెట్టుబడిదారులకు మొండి బకాయిలు మాఫీ చేస్తూ,సబ్సిడీలు ఇస్తూ వారికి మేలు చేస్తుందని, లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలపై భారం పడే విధంగా బిజెపి పరిపాలన కొనసాగుతుందని వెంకటరెడ్డి విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో మహాసభల ప్యాట్రన్ కలవేన శంకర్, ఆహ్వాన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్, టేకుమల్ల సమ్మయ్య,కోశాధికారి కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్,ఆహ్వాన సంఘం నా యకులు పొనగంటి కేదారి,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,న్యాలపట్ల రాజు, పైడిపల్లి రాజు,కాశెట్టి లక్ష్మయ్య, పిట్టల సమ్మయ్య,వెల్దశీడి దామోదర్, పిట్టల శ్రీనివా స్,బెజ్జంకి కాళిదాస్,అల్లేపు రాజు, కేంసారం నర్సయ్య, పి. శ్రీనివాస్,జక్కుల ఆగయ్య,బా గోతం వీరయ్య ,ఏం . తిరుపతి, పి. కొముర య్య,గందె కొమురయ్య,మహేందర్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వివో ఏల సమ్మెకు సంఘీభావం తెలిపిన మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ



గంభీరావుపేట మే 27 (ప్రజా జ్యోతి); గంభీరావు పెట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమ్మె బుధవారం రెండో రోజుకు చేరుకుంది మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ వి ఓ ఎల్ సమ్మె చేస్తున్న వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. వివో ఏల,సమస్యలు మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం ఇస్తానని వారికి తెలిపారు.

# కొనుగోళ్లపై ప్రతిపక్షాల ప్రచారాలు నమ్మొద్దు



## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

తిమ్మాపూర్ మే27 (ప్రజాజ్యోతి) ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. కరీంనగర్ నగర పాలక సంస్థ 7వ డివిజన్ పరిధిలోని సదాశివపల్లి గ్రామంలో మహిళ సంఘాల సభ్యులకు చీరలు, గ్రామానికి చెందిన ఏడుగురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం రైతుల్లో అయోమయం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతాంగాన్ని, వ్యవసాయ రంగాన్ని ఏ మాత్రం పట్టించుకోలేదని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం,అభివృద్ధికి చిత్తశుద్ధితో పాటుపడుతుంటే విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా రైతులు వాస్తవాలను గుర్తించి ప్రభుత్వంపై విశ్వాసం ఉంచాలని అన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,వారి అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు.రైతు పండించిన ప్రతి గింజ కొంటామని,కొనుగోళ్ల విషయంలో అపోహలు వీడాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రైతులను కోరారు.రైతులు పండించిన ధాన్యానికి సరైన ధర లభించేలా కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు.రైతుల శ్రమ వృథా కాకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని చెప్పారు. రైతుల కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడం కంటే, అభివృద్ధికి సహకరించాలని ప్రతిపక్షాలకు డాక్టర్ కవ్వంపల్లి సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఉప కమిషనర్ వేణుమాధవ్, స్థానిక కార్పొరేటర్ ఆకుల నందిని, డివిజన్ అధ్యక్షుడు బండి మల్లేశం,జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు ఏనుగు చుక్కారెడ్డి, రామిడి తిరుపతి, సింగిరెడ్డి మల్లారెడ్డిన ఎస్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి వలసల వెల్లువ

కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంకట్రావుపల్లి
4,8 వ వార్డ్ బీఆర్ఎస్ సభ్యులు
కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన
ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం
ప్రభుత్వ ప్రగతికి ఆకర్షితులయ్యే చేరికలన్న
మండల అధ్యక్షులు సువీన్ యాదవ్




**బోయినిపల్లి,మే27 (ప్రజాజ్యోతి)** బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం సమక్షంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలోని ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ చేరికల కార్యక్రమం జరిగింది.

**సువీన్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ లో చేరికలు:**

బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన సువీన్ యాదవ్ ఆధ్వర్యంలో వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెసు పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సాగుతున్న ప్రజా పాలన, నియోజకవర్గంలో శరవేగంగా జరుగుతున్న విద్యా, మౌలిక వసతుల ప్రగతిని చూసి ఇతర పార్టీల నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ వైపు వస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ నమ్ముకుని వచ్చిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత, రక్షణ ఉంటుందని భరోసా ఇచ్చారు.

**మండలంలో తిరుగులేని శక్తిగా కాంగ్రెస్:**

మండల అధ్యక్షుడు సువీన్ యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో బోయినిపల్లి మండలంలో చేరికలు జరగడం హర్షణీయమన్నారు. వెంకట్రావుపల్లి నాయకుల చేరికతో గ్రామంలో పార్టీ మరింత పటిష్టంగా మారిందని, రాబోయే రోజుల్లో మండలాన్ని కాంగ్రెస్ కిల్లాగా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే సేవలను బలోపేతం చేయడానికే తాము పార్టీలో చేరినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావుపల్లి సర్పంచ్ ఇరువాల సంధ్యా మహేందర్, పొనుగంటి ఇంద్రారెడ్డి, 4 వ వార్డు సభ్యులు దూస రాజశేఖర్, మైదాపు సాయి కృష్ణ, నల్లాల శ్రీకాంత్, 8 వ వార్డ్ సభ్యులు సవానపెల్లి విక్రమ్ కిషోర్, సవనపెల్లి వినయ్, సవనపెల్లి శ్రీకాంత్, సవనపెల్లి మధు మండల కాంగ్రెస్ నాయకులు దయ్యాల రాజశేఖర్, మొగులోజీ రజినీకాంత్ అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ కమిటీలోకి సబ్బని వెంకట్?

వెంకట్ పుట్టినరోజు లోపే చేరిక
పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్ష అధ్యక్ష పదవి, జాతీయ స్పోక్స్ పర్సన్ గా రాజకీయ ఆరంగేట్రం?



**జమ్మికుంట, మే27 (ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన సామాజిక కార్యకర్త సబ్బని వెంకట్ జనసేన పార్టీలో చేరేందుకు చర్చలు నడుస్తున్నట్టు సోషల్ మీడియాలో న్యూస్ వైరల్ అవుతుంది. హైదరాబాద్‌లో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తల్లూరిను ఆయన స్వగృహంలో సబ్బని వెంకట్ మర్యాదపూర్వకంగా కలిసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మొదట ఈ భేటీని సాధారణ సమావేశంగానే భావించినప్పటికీ, విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ సమావేశానికి రాజకీయ ప్రాధాన్యత ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవలే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరిలో ఉన్న డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో కలిసి పార్టీలో చేరిక అంశంపై చర్చలు జరిగినట్లు సమాచారం. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మారుతున్న రాజకీయ పరిస్థితులు, యువత రాజకీయాల్లో పాత్ర, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిసింది. ఏపీలో జనసేన పార్టీ చేపడుతున్న ప్రజాకేంద్రిత కార్యక్రమాలు, అభివృద్ధి దార్శనికత, పారదర్శక పాలన, యువత సాధికారత వంటి అంశాలు సమావేశంలో ప్రధాన చర్చాంశాలుగా నిలిచినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ వరుస భేటీలతో సంబంధిత నాయకుడు వెంకట్ తన పుట్టిన రోజు వేడుకలు జనసేన పార్టీ లో చేరినక అట్టహాసంగా నిర్వహించనునట్లు సమాచారం. హుజురాబాద్ నియోజకవర్గం పై పట్టు ఉన్న సబ్బని వెంకట్ రాజకీయ అరంగ్రేటం తో ఆసక్తికర చర్చ కొనసాగుతోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో పటిష్ట భద్రత ఏర్పాట్లు.

సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దు.
జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.



**వేములవాడ,మే.27:ప్రజాజ్యోతి.** బక్రీద్ పండగ నేపథ్యంలో వేములవాడ పట్టణ పరిధిలోని ఓల్డ్ అర్బన్ కాలనీలో గల ఈద్గాని ప్రత్యక్షంగా సందర్శించి భద్రతపరమైన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు , సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగాఎస్పీమాట్లాడుతూబక్రీద్ పండుగను అందరూ కలిసిమెలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. జిల్లాలో ఉన్న ఈద్గాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ అవసరమైన అన్ని భద్రతా చర్యలను పూర్తి చేసినట్లు తెలిపారుప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ శాంతి, సామరస్యాల పరిరక్షణకు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి కార్యకలాపాలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ లో24/7 వాహనాల తనిఖీలు చేపట్టి పశువుల అక్రమ రవాణా జరగకుండా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలియజేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని, సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్ తదితర మాధ్యమాల్లో విద్వేషాలను రెచ్చగొట్టే మార్ఫింగ్ ఫోటోలు, అసత్య ప్రచారాలు, ప్రేరేపిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఎస్పీ పట్టణ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్,ట్రాఫిక్ ఎస్.ఐ రాజు సిబ్బంది ఉన్నారు.

# వరి--మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలి

– రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి
– ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి, ప్రతినిధి మే27 ప్రజా జ్యోతి:** వరి మరియు మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులతో పాటు రైస్ మిల్లర్ల యజమానులు, లారీ అసోసియేషన్ ప్రతినిధులతో ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో వరి, మొక్కజొన్న కొనుగోళ్లు ఇప్పటికే 80 శాతం వరకు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన కొనుగోళ్లు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ధాన్యం దిగుమతుల విషయంలో రైస్ మిల్లర్లు మరింత వేగం పెంచాలని కోరారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తడిసిన లేదా రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియలో లారీ అసోసియేషన్ సభ్యులు సమన్వయంతో పనిచేసి రైతులకు సహకరించాలని సూచించారు. రైతులను ఎవరూ ఇబ్బందులకు గురి చేయవద్దని హెచ్చరించారు. ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ పారదర్శకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు



చేస్తున్న అసత్య ప్రచారాలను రైతులు నమ్మవద్దని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ డీఎం శ్రీకాంత్ రెడ్డి, శ్రీనాథ్, ఇతర శాఖల అధికారులు, రైస్ మిల్లుల యజమానులు, లారీ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.

**వేములవాడ,మే,27:ప్రజాజ్యోతి.** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా బుధవారం రోజున వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు,రౌడీషీటర్లునేరస్తులపై నిఘాఅంశాలనుసమీక్షిం చారుఅలాగే స్టేషన్ పరిసరాలపరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరాతీశారు. సందర్భంగాఎస్పిమాట్లా డుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. అధికారులు,సిబ్బంది అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం దగ్గర ఉండాలని, పట్టణాల్లో,గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,ఎస్.ఐ లు ప్రేమనదం, శ్రీనివాస్, ఎల్లగౌడ్, సిబ్బంది ఉన్నారు.

## జాతీయ రహదారి 563 నిర్మాణంపై సమీక్ష



**కరీంనగర్ బ్యూరో, మే 27 (ప్రజాజ్యోతి )** వరంగల్ కరీంనగర్ జాతీయ రహదారి 563 నిర్మాణంలో సమస్యలు పరిష్కరిస్తూ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులను, ఆర్డీవోను ఆదేశించారు. జాతీయ రహదారి 563 నిర్మాణం అంశమై ఎన్ హెచ్ ఏ ఐ, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు ఎదురవుతున్న ఇబ్బందులను గురించి విచారించారు. నూరు శాతం పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈదుల గట్టపెల్లి గ్రామం వద్ద సర్వీస్ రోడ్డు నిర్మాణ సాధ్యసాధ్యాలను పరిశీలించాలని, గట్టుదుద్దెనపల్లి గ్రామం వద్ద డ్రైనేజీ నిర్మాణం, భూ సేకరణ తదితర అంశాలపై చర్చించారు. నిర్మాణంలో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు. సమావేశంలో ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్టు సంచాలకులు భరద్వాజ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో అకాల వర్షాల గాలుల ప్రభావం

**– క్షేత్రస్థాయిలో పర్యటించి సహాయక చర్యలు చేపట్టిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్ కార్పొరేషన్, మే 27 ప్రజాజ్యోతి:-** మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం,భారీ గాలుల బిభత్సమ్ కారణంగా చెట్లు,విద్యుత్ స్తంబాలు, వైర్లు రోడ్లపై, ఇండ్లపై పడడంతో ప్రజలు ఇబ్బందులు పడకుండా, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు క్షేత్రస్థాయిలో పర్యటించి దగ్గరుండి వాటిని తొలగింప చేసారు 42వ డివిజన్, కాశ్మీర్ గడ్డ, గోదాం రోడ్, కలెక్టరేట్ రోడ్, జెడ్.పి క్వార్టర్స్ పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. వర్షాల ధాటికి కూలిన చెట్ల వల్ల రాకపోకలకు ఆటంకం కలగకుండా, అధికారులతో మాట్లాడి వెంటనే వాటిని తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా, జెడ్.పి. క్వార్టర్స్‌లోని వృద్ధుల సంరక్షణ కేంద్రం వద్ద భారీ వృక్షం కూలి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన యాదగిరి సునీల్ రావు అక్కడికి చేరుకుని చెట్లను తొలగించడమే కాకుండా, విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగవంతం అయ్యేలా అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ, "ప్రస్తుతం పాఠశాలలకు సెలవులు ఉన్నందున పిల్లలు బయట ఆడుకునే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో కూడా అకాల వర్షాలు, భారీ గాలులు వీచే సూచనలు ఉన్నందున, తల్లిదండ్రులు పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు ప్రమాదకరమైన చెట్ల కింద లేదా పాతబడిన గోడల వద్ద ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా ప్రజలకు ఇబ్బంది జరిగిన మున్సిపల్ సిబ్బంది 24/7 అందుబాటులో ఉంటారని సంబంధిత కార్పొరేటర్లకు లేదా అధికారులకు ఏదైనా ఇబ్బంది వస్తే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ తొలగింపులో మున్సిపల్ డి. ఆర్. ఎఫ్ సిబ్బంది, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది,ట్రాన్స్కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**– అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి**

**– జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**




**కరీంనగర్ బ్యూరో,మే 27(ప్రజాజ్యోతి )** జూన్ 2 వ తేదిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు జిల్లా కేంద్రంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న వేడుకలకు సీటింగ్ ఏర్పాట్లు, ఇతర అన్ని కార్యక్రమాలు ప్రోటోకాల్‌కు అనుగుణంగా పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలందరికీ తగిన వసతులు సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, నిర్వహణపై కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం సాయంత్రం జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రతిబింబించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన పెంచే విధంగా ప్రత్యేక ప్రదర్శనలు, సమాచార కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఫైర్ శాఖ, సఖి, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, మెప్మా, వ్యవసాయ శాఖ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, విద్యుత్ శాఖ తదితర అంశాలకు సంబంధించి ప్రత్యేక థీమ్ ఆధారిత స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామ స్థాయిలో కూడా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను ఆవిర్భావ వేడుకల్లో ప్రదర్శించాలని, ఆస్తులు, రుణాల పంపిణీ సర్టిఫికెట్లు, స్వశక్తి మహిళలకు బ్యాంకు లింకేజీల పంపిణీ వంటి కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆహ్వానితులందరికీ ఆహ్వానాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డి ఆర్డిఓ మహేశ్వర్ డిసిపి వెంకటరమణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి డిపిఓ జగదీశ్వర్ మెప్మా పీడీ స్వరూప రాణి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి డి ఆర్ డి ఓ గీత వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి బీసీడీవో అనిల్ ప్రకాష్, పలువురు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు



# రైతులు ఆందోళన చెందవద్దు.

- తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న



**కరీంనగర్ కలెక్టరేట్, మే 27(ప్రజాజ్యోతి)** కరీంనగర్ మార్కెట్ యార్డులో అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యం పరిస్థితిని బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు భరోసా కల్పించారు. ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రైతులతోనూ మాట్లాడి భరోసా కల్పించారు. అకాల వర్షాలతో కొంత ధాన్యం తడవడం బాధాకరమని పేర్కొన్న ఆయన, సమాచారం అందిన వెంటనే మంగళవారం రాత్రి సమయంలో మార్కెట్ యార్డుకు చేరుకుని ధాన్యానికి మరింత నష్టం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టామని తెలిపారు. పెద్ద మొత్తంలో ధాన్యం తడవకుండా టార్పాలీన్లు ఏర్పాటు చేయడం, నీరు బయటకు వెళ్లేలా ఏర్పాట్లు చేయడం, హమాలీలను పెద్ద ఎత్తున నియమించడం వంటి చర్యలు చేపట్టామని చెప్పారు. బుధవారం ఉదయం కూడా యుద్ధ ప్రాతిపదికన పనులు కొనసాగుతున్నాయని, ధాన్యానికి నష్టం జరగకుండా అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. మొక్కజొన్న నిల్వ కోసం అదనంగా రెండు గోదాములను ఏర్పాటు చేసి, అందులో భద్రపరిచే చర్యలు తీసుకున్నామని చెప్పారు. తడిసిన ధాన్యం సమస్యను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం తప్పకుండా కొనుగోలు చేస్తుందని వారు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అదనంగా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, మార్క్‌ఫెడ్, సివిల్ సప్లై అధికారులు, డీఎంలతో చర్చించి మరిన్ని టార్పాలీన్లు, హమాలీలను ఏర్పాటు చేశామని తెలిపారు. ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని, రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆకుల నరసన్న కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల రైతులకు అండగా ఉంటుందని నరసన్న స్పష్టం చేశారు.

# నగర పారిశుధ్యం పనుల్లో నిర్లక్ష్యం వద్దు

**కరీంనగర్ కార్పొరేషన్, మే 27 ప్రజా జ్యోతి :-** నగర పారిశుధ్యం పనుల్లో నిర్లక్ష్యం చేయరాదని... అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో బుధవారం రోజు పారిశుధ్య విభాగం సూపర్ వైజర్లు, ఇన్ స్పెక్టర్ లు, జవానులతో సమీక్షా సమావేశం జరిగింది. నగరంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణ, అకాల వర్షాల పట్ల అప్రమత్తత, ముందస్తు సహాయక జాగ్రత్త చర్యలు, ఇంకుడు గుంతల గుర్తింపు, ఆన్ లైన్ లో ఫోటోల అప్ లోడ్ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పారిశుధ్యం పనుల పై పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... నగర పారిశుధ్య పనుల పై ఇన్స్పెక్టర్ లు, జవానులు, సూపర్ వైజర్లు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో పారిశుధ్య ప్రక్రియ నిరంతరాయంగా సాగాలని, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉదయం 5 గంటలకే ఫీడ్ లో ఉండి విధులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. విధుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించినా చర్యలు తప్పవన్నారు. ?బక్రీద్ పండుగకు ప్రత్యేక పారిశుధ్య పనులు చేయాలన్నారు. నగరంలో ఎక్కడ చెత్తా చెదారం, వ్యర్థాలను ఎప్పటికప్పుడు సేకరించి చర్యలు తీస్కోవాలని




ఆదేశించారు. కురుస్తున్న?అకాల వర్షాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. నగర ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. డ్రైనేజీలు పొంగకుండా, రోడ్ల పై నీరు నిలవకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గాలివానతో చెట్లు విరిగిపోతే వెంట వెంటనే తొలగించాలన్నారు. నెలాఖరులోగా నగరంలో ఇంకుడు గుంతల పై ఇంటింటికి తిరిగి గుర్తించాలన్నారు. ?ఇంకుడు గుంతల ఉంటే వాటికి ఫోటోలు తీసి...వివరాలతో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ?ఈ సమావేశంలో పారిశుధ్య విభాగానికి చెందిన సూపర్ వైజర్లు, ఎస్సైలు, జవానులు మరియు ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అదనపు కమీషనర్ సువార్త, వెటర్నరి అధికారి దుర్గాప్రసాద్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి బషిరొద్దిన్, ఎంహెచ్ఓ సుమన్, ఇన్స్పెక్టర్లు, శ్యామ్ రాజ్, అనిల్, ఎస్సైలు, జవానులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**వేములవాడ,మే,27:ప్రజాజ్యోతి.** వేములవాడ నియోజకవర్గ పరిధిలోని వేములవాడ అర్బన్ మండల పరిధిలో 13 మంది లబ్ధిదారులకు 4 లక్షల 13 వేల చెక్కులను లబ్ధిదారులకు వేములవాడ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఎర్రం ఆగయ్య ఎర్రం రాజు కొలుగురి మధు పటేల్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



# యశోద హాస్పిటల్స్‌లో అత్యాధునిక ఎంఆర్ గైడెడ్ రేడియోథెరపీ

## రేడియేషన్ అంకాలజిస్ట్ డా. భారత్ చంద్ర




**కరీంనగర్ టౌన్, మే 27 (ప్రజాజ్యోతి):** దేశంలో క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో అత్యాధునిక చికిత్సా విధానాల అవసరం మరింత పెరుగుతోందని రేడియేషన్ అంకాలజిస్ట్ డా. భారత్ చంద్ర తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం 2020లో భారతదేశంలో సుమారు 11.6 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదయ్యాయని, 2040 నాటికి ఈ సంఖ్య 20 లక్షలకు పైగా చేరే అవకాశముందని గ్లోబల్ క్యాన్సర్ అబ్జర్వేటరీ వెల్లడించినట్లు పేర్కొన్నారు. క్యాన్సర్ చికిత్సలో రేడియోథెరపీ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన తెలిపారు. అధిక శక్తి కిరణాల ద్వారా క్యాన్సర్ కణాలను నాశనం చేయడం, ట్యూమర్ పెరుగుదలను నియంత్రించడం ఈ విధానం ప్రధాన లక్ష్యమన్నారు. శస్త్రచికిత్సకు ముందు ట్యూమర్ పరిమాణాన్ని తగ్గించడం, శస్త్రచికిత్స అనంతరం మిగిలిన కణాలను తొలగించడం, చివరి దశ రోగులకు ఉపశమనం కల్పించడం వంటి ప్రయోజనాలు రేడియోథెరపీ ద్వారా లభిస్తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో యశోద హాస్పిటల్స్ దేశంలో తొలిసారిగా అత్యాధునిక ఎంఆర్ గైడెడ్ రేడియోథెరపీ సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. స్వీడన్‌కు చెందిన ఎలెక్టా సంస్థ రూపొందించిన "ఎలెక్టా యూనిటీ ఎంఆర్ లైనాక్" వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంఆర్ఐ స్కానింగ్ మరియు ఖచ్చితమైన రేడియేషన్ చికిత్సను సమన్వయం చేసిన ఈ సాంకేతికత ద్వారా చికిత్స సమయంలోనే ట్యూమర్‌ను ప్రత్యక్షంగా గమనిస్తూ రేడియేషన్ అందించవచ్చని చెప్పారు. రియల్ టైమ్ ఎంఆర్ఐ చిత్రాల ఆధారంగా ట్యూమర్ స్థానాన్ని నిరంతరం పరిశీలించడం వల్ల ఆరోగ్యకరమైన కణజాలానికి నష్టం తగ్గుతుందని డా. భారత్ చంద్ర పేర్కొన్నారు. కృత్రిమ మేధ ఆధారిత అడాప్టివ్ ట్రీట్మెంట్ ప్లానింగ్ సహాయంతో రోగి శరీర నిర్మాణంలో వచ్చే మార్పులకు అనుగుణంగా చికిత్సను సవరించవచ్చని తెలిపారు. దీంతో దుష్ప్రభావాలు తగ్గడమే కాకుండా అవసరమైన చోట అధిక మోతాదులో రేడియేషన్‌ను సురక్షితంగా అందించే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రత్యేకంగా ప్రోస్టేట్, కాలేయం, ప్యాంక్రియాస్, మెదడు మరియు జీర్ణాశయ క్యాన్సర్ చికిత్సలో ఈ సాంకేతికత ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని వైద్యులు తెలిపారు. "స్టీరియో టాక్టిక్ ఎంఆర్ గైడెడ్ అడాప్టివ్ రేడియోథెరపీ" విధానం ద్వారా అత్యల్ప దుష్ప్రభావాలతో అత్యధిక ఖచ్చితత్వం కలిగిన చికిత్స అందించవచ్చని పేర్కొన్నారు. అధునాతన ఎంఆర్ఐ బయోవార్కర్ సాంకేతికతల సహాయంతో ట్యూమర్ స్వభావాన్ని మరింత స్పష్టంగా గుర్తించే అవకాశం కూడా ఉందన్నారు. అత్యాధునిక వైద్య సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా యశోద హాస్పిటల్స్ క్యాన్సర్ రోగులకు మరింత నాణ్యమైన చికిత్స అందించేందుకు తమ కట్టుబాటును మరోసారి చాటిచెప్పిందని వైద్య నిపుణులు తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి..

### – మహిళలకు చీరల పంపిణీ..

### – మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్




జమ్మికుంట,మే27 ( ప్రజాజ్యోతి ): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం లో మహిళకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాలలో పురోగతి సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నారు. మహిళలు మీ సంఘాల నుండి గ్రూప్ గా కానీ, వ్యక్తిగతంగా గానీ యూనిట్ లు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న అందుకు సహకరించడానికి ముందుటమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఇంచార్జి టీఎంసీ మల్లీశ్వరి, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, పట్టణ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు లావణ్య, జ్యోతి, గీత లతో పాటు పలువురు అర్పిలు, ఓబీలు పాల్గొన్నారు.

## ఇల్లు కాలిపోయి నిరాశ్యులైన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని జాఫర్ఖాన్పేట్ గ్రామానికి చెందిన తూడి కుమార్ కు చెందిన ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమైంది. ఇల్లు కాలిపోయి నిరాశీయులైన కుటుంబాన్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ బుధవారం రోజున పరామర్శించారు. ఆర్థిక సహాయంగా 25 కిలోల బియ్యం నగదును అందజేశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కృషి చేస్తానన్నారు. ఈయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య. స్థానిక సర్పంచ్ జ్యోత్స్న శ్రీనివాస్. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. తదితరులు ఉన్నారు.

## మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

### – రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్



జమ్మికుంట, మే27 ( ప్రజాజ్యోతి ): రాష్ట్రంలో మైనార్టీలు, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ అన్నారు. జమ్మికుంటలో పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లిం, క్రైస్తవ, జైన, బౌద్ధ మైనార్టీలకు విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. భవిష్యత్తులో మైనార్టీల కోసం ప్రత్యేక డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వెనుకబడిన ఫకీర్, దూదేకుల, పత్తర్ కాడ్, కాశి, షేక్ తదితర వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మైనార్టీ వెనుకబడిన తరగతుల మహిళల విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు లౌకిక విలువలను పరిరక్షించాలని కోరిన ఆయన, అన్ని వర్గాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధిగా భావిస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని తెలిపారు. భారతదేశంలో లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల గ్రూపుల రాష్ట్ర కన్వీనర్ మహమ్మద్ అంకుష్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ అలీ, మైనార్టీ నాయకులు అన్వర్, పాషా, రఫీ, విద్యావేత్త అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డును ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్ బ్యూరో, మే 27( ప్రజాజ్యోతి ) కరింనగర్ రూరల్ మండలంలోని ఇరుకుల్లా గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన సిసి రోడ్డును బుధవారం రోజున కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ కురుమ సంఘ పెద్దలు బీరప్ప అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రి బండి సంజయ్ ని కోరడంతో, నిధులు మంజూరుకు ఈ సందర్భంగా మంత్రి వారికి హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం నిధులు కేటాయించి, అండగా నిలిచిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో ఎంపీవో జగన్మోహన్ రెడ్డి, గ్రామ కార్యదర్శి గ్రామ అభినవ్, సర్పంచ్ రమేష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ రాకేష్, గ్రామ వార్డు మెంబర్లు బిజెపి నాయకులు అనిల్, సంపత్ ,రాము, శ్రీనివాస్ శ్రీధర్ ,కురుమ సంఘ పెద్దలు, మండల నాయకులు ఉప సర్పంచులు శ్రీనివాస్, గోపాల్ రమేష్ ,మండల నాయకులు కమలాకర్ రెడ్డి ,శివరామకృష్ణ ,అమరేందర్ రెడ్డి, సుజన్ శ్రీనివాస్ ,శంకరయ్య, అరవింద్, దేవేందర్ ,నగేష్ ,అనిల్ తదితరులు పాల్గొన్నారు

## మంథని, గుంజపడుగు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన బిజెపి బృందం

### – రైతుల గోస పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

### – బిజెపి శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు



మంథని, మే 27 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రైతుల గోస పట్టించుకోకపోవడంపై భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మంథని మార్కెట్ యార్డ్, మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ఎమ్మెల్యేలు, కాటిపెల్లి వెంకటరమణారెడ్డి, పైడి రాకేష్‌రెడ్డి, రామారావు పాటిల్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఓ కూడిన బృందం సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు లు మాట్లాడుతూ వరి, మొక్కజొన్న, శనిగలు, కందుల కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆరోపించారు. బీజేపీ చేపట్టిన "రైతు గోస -- బీజేపీ భరోసా" కార్యక్రమం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఇప్పటికే 80 శాతం ధాన్యం కొనుగోలు పూర్తయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో లక్షలాది క్వింటాళ్ల ధాన్యం ఇప్పటికీ కుప్పలుగా పేరుకుపోయి ఉందని వారు ఆరోపించారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సొంత నియోజక వర్గంలోని కొనుగోలు కేంద్రాల్లో కూడా ఇదే పరిస్థితి ఉందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ ఆందోళన చేపట్టిన రైతులపై కాటారం ప్రాంతంలో అక్రమ కేసులు నమోదు నమోదు చేయడం దురదృష్టకరమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు అవసరమైన లారీల కొరత తీవ్రంగా ఉందని వారు తెలిపారు. దీంతో ధాన్యం నిల్వలు కుప్పలు తిప్పలుగా పెరిగిపోతున్నాయని ఈ దుస్థితి వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిజెపి మంథని నియోజకవర్గ నాయకులు చందుపట్ల సునీల్ రెడ్డి, చల్ల నారాయణరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాష్, రాపర్తి సంతోష్, నాంపల్లి రమేష్, సామల అశోక్, బొల్లంపల్లి లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

# ప్రజా తీర్పుకు సిద్ధమా..?

**అసెంబ్లీ రద్దు చేసి ఎన్నికలకు రావాలి**

**: సీఎం రేవంత్‌కు బిజెఎల్‌పి నేత మహేశ్వరరెడ్డి సవాల్**

**; "రైతు గోస--బీజేపీ భరోసా" బస్సు యాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ నేతల విరుచుకుపాటు**



**పెద్దపల్లి ప్రతినిధి, మే 27 ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తోందని, పాలన పూర్తిగా గాడి తప్పిందని బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వరరెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రజల మద్దతు తమకే ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం చెబితే అసెంబ్లీని వెంటనే రద్దు చేసి ప్రజా తీర్పుకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు ఆయన సవాల్ విసిరారు. బుధవారం "రైతు గోస--బీజేపీ భరోసా" పేరుతో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్న బస్సు యాత్ర మూడో రోజు పెద్దపల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించి రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం, తూకం సమస్యలు, దళారుల దోపిడీ, కల్లాల్లో రోజుల తరబడి నిరీక్షణ వంటి సమస్యలను రైతులు బీజేపీ బృందం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుండగా, నిరుద్యోగులు నిరాశలో ఉన్నారని, మహిళలు భరోసా కోల్పోయారని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు కల్లాల్లో రోజుల తరబడి పడిగాపులు కాస్తున్న పరిస్థితి నెలకొన్నదన్నారు. ధాన్యం కొనుగోళ్లలో దళారుల పెత్తనం పెరిగిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లలో కోతల పేరుతో భారీ అక్రమాలు జరిగాయని, దాదాపు రూ. 2160 కోట్ల మేర దోపిడీ జరిగిందని సంచలన ఆరోపణలు చేశారు. ఈ డబ్బు ఎక్కడికి వెళ్లిందో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారాలకే పరిమితమైందని, రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే పెండింగ్ చెల్లింపులు విడుదల చేసి కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతు, యువత, మహిళ, కార్మిక వర్గాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరుగుతోందని, రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ బస్సు యాత్రలో ఈటెల రాజేందర్, మలక కొమురయ్య, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు, పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ధూమపాన కేంద్రంగా టి పాయింట్‌లు ?

**- స్మోకింగ్ చేసే వారికన్నా ,పక్కనున్న వారికే ప్రమాదం అంటున్న వైద్యులు,**

**అధికారులు తనిఖీలు చేపట్టాలని కోరుతున్న టి ప్రియులు,**



**ఎండపల్లి, మే 27,ప్రజా జ్యోతి** మండలంలో కొన్ని టీ పాయింట్ లు ధూమపాన కేంద్రంగా మారుతున్నాయని,టి ప్రియులు (చాయ్ తాగే వారు)ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మండల వ్యాప్తంగా కొన్ని టీ పాయింట్ ల్లో ప్రత్యేకంగా యువత టి తాగ డానికి వచ్చి స్మోకింగ్ చేస్తూ, పొగను వదిలేస్తూ,మిగతా టి తాగే వారికి ఇబ్బంది గా మారుతున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు, సిగరెట్ ల పొగతో ధూమపాన కేంద్రంగా మారిన ఆ టీ పాయింట్ ,గురించే పలువురు చర్చించుకుంటున్నారు, యువత సిగరెట్లకు అలవాటు పడుతూ, మొబైల్ ఫోన్లలో ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడుతు న్నారని, ఇదే ముసుగులో డ్రగ్స్ కూడా అలవాటు పడుతున్నారేవె ానని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు,దీని ప్రభావంతో వారి చదువు, భవిష్యత్తు దెబ్బతింటోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, టి షాప్ ల్లో ఈ స్మోకింగ్ వెలువడుతున్న పొగ, దుర్వాసన కారణంగా తాగే వారి కన్నా సమీ ాపంలో ఉన్న వారికే ఎక్కువ ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది అంతే గాకుండా టీ తాగడానికి వచ్చే టీ ప్రియులు,చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలు ఏర్పడి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం లేకపోలేదు,కాలుష్యం పెరిగి పరిసరాల వాతావరణం కూడా దెబ్బతింటోంది. సాధారణంగా టీ పాయింట్ లు టీ తాగే ప్రదేశాలు స్నేహితులు కలిసే చోటుగా , పేర్కొంటారు,పిల్లలు పెద్ద లు అనే తేడ లేకుండ ,మానసిక ప్రశాంతత కోసం టీ తాగుదామని వెళ్లేవారికి, టి పాయింట్ లలో అక్కడ ధూమపాన సమస్య ఇబ్బందిగా మారి,వెనుతిరిగి వస్తున్నారంటే అక్కడ ఎంత మొత్తంలో ధూమపానం కేంద్రంగా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు,కోట్పా (సిగరెట్ లు,పొగాకు ఉత్పత్తులు )చట్టం ప్రకారం బహిరంగ ప్రద ేశాలలో ధూమపానం చేయడం నిషేధం , ధూమపాన కేంద్రంగా మారిన టీ పాయింట్ వద్ద నిలబడడం, కూర్చోవడం,వల్ల ,సెకండ్ హ్యాండ్ స్మోక్ (ప్రక్క వారు వదిలే పొగ పీల్చడం ) సోకి క్యాన్సర్ ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా లేకపోలేదు ,పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు వెంటనే పోలీసులు, అధికారులు తనిఖీలు నిర్వహించి, ధూమపాన కేంద్రంగా మారిన టి పాయింట్ ల పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ,టి ప్రియులు, కోరుతున్నారు,

## అగ్నికి ఆహుతైన మామిడి తోటను పరిశీలించిన దావ వసంత సురేష్



**రాయికల్, మే 27 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామానికి చెందిన రైతు లావుడ్య సురేష్‌కు చెందిన మామిడి తోట ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతై పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ గురువారం ఘటన స్థలానికి చేరుకుని కాలిపోయిన మామిడి తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత రైతు లావుడ్య సురేష్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి రైతుకు ప్రభుత్వం తరపున తక్షణమే నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు ఇలాంటి కష్టకాలంలో ప్రభుత్వం అండగా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బర్కం మల్లేష్, మాజీ సర్పంచ్ లావుడ్య నందునాయక్, నాయకులు మారంపెల్లి సాయికుమార్, అంగోత్ తిరుపతి, వాసాల రాంప్రసాద్, ధర్మాజీపేట బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న పట్నాల కార్యక్రమంలో పాల్గొన్న జీవన్ రెడ్డి, దావ వసంత సురేష్



**రాయికల్, మే 27 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో నిర్వహించిన మల్లన్న పట్నాలు, బోనాల కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మరియు జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని మల్లన్న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు కోరుకున్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యాదవ సంఘం సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మండల పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్, మండల కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, న్యాయవాది తాటిపర్తి రాంచంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ వాసరి రవి, రాజేందర్ గౌడ్, మారంపెల్లి సాయికుమార్, దుగ్యాల రమాపతిరావు, దుగ్యాల రాజేశ్వర్ రావు, యాచమనేని సంతోష్ రావు, జకిలేటి హరీష్ రావు, సత్యం గౌడ్, ఎనుగంటి రవి, డి. లక్ష్మణ్ రావు, డి. రాము, కోల రాజు, ఎనుగంటి రాములు, రాజు రావు, వాసాల రాంప్రసాద్, కట్కం సాయి దశమందం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# గాలివాన బీభత్సం.. కోళ్ల ఫారం ధ్వంసం

## మన్నెగూడెంలో రైతు నల్ల నరేందర్‌కు భారీ నష్టం



భీమారం, మే 27 ( ప్రజాజ్యోతి )భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి వీచిన భారీ గాలివానతో గ్రామానికి చెందిన నల్ల నరేందర్ నిర్వహిస్తున్న బయిలర్ కోళ్ల ఫారం పూర్తిగా ధ్వంసమైంది. సుమారు ఎనిమిది వేల కోళ్లతో నిర్వహిస్తున్న ఫారంలోని రేకుల షెడ్డు నేలమట్టమవడంతో భారీ నష్టం సంభవించింది.షెడ్డు ధ్వంసం వల్ల రూ.5 నుంచి 6 లక్షల వరకు నష్టం వాటిల్లగా, కోళ్ల మృతి మరియు ఇతర నష్టాలతో కలిపి దాదాపు రూ.10 లక్షల వరకు నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. కోళ్ల పెంపకమే జీవనాధారంగా ఉండటంతో ప్రస్తుతం కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది.ఘటన విషయం తెలుసుకున్న గ్రామస్థులు ఫారం వద్దకు చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం స్పందించి నష్టం అంచనా వేసి తక్షణ సహాయం అందించాలని నల్ల నరేందర్ కోరుతున్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



గొల్లపెల్లి మే 27 (ప్రజాజ్యోతి)గొల్లపెల్లి మండలంలోని అగ్గిమల్ల గ్రామంలో పద్మశాలి సంఘం సేవా కార్యక్ర మాలు అభినందనీ యంగా కొనసాగు తున్నాయి గ్రామానికి చెందిన సంఘ సభ్యుల్లో ఎవరైనా మృతి చెందినప్పుడు వారి కుటుంబ సభ్యులకు పద్మశాలి సంఘం తరపున రూ.5,000 ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు సంఘ కార్యవర్గ సభ్యులు తెలిపారు ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఏనగందుల రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి న సంఘ ప్రతినిధులు వారి కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్ట సమయంలో కుటుం బాలకు తోడుగా నిలబడటం సంఘ బా ధ్యత అని పేర్కొన్నారుగ్రామంలో సంఘ ఐక్యతను పెంపొ ందిస్తూ సభ్యుల కుటుంబాలకు అండగా నిలుస్తూ పద్మశాలి సంఘం చేస్తున్న సేవలను గ్రామస్థులు అభినందించారు ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గూడూరు లక్ష్మీకాంతం ప్రధాన కార్యదర్శి ఎన్నం అశోక్ కోశాధికారి ఏనగందుల రాజేశం గౌరవాధ్యక్షులు గూడూరి లవన్ కుమార్ సంఘ సభ్యులు ఏనగందుల లక్ష్మీనారాయణ ఏనగందుల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎరువుల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు

## – యూరియా అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తప్పవు



బుగ్గారం, మే 27 ప్రజాజ్యోతి : వ్యవసాయ అవసరాల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఎరువులు రైతులకు సక్రమంగా అందుతున్నాయా అనే దానిపై బుగ్గారం మండల కేంద్రంలోని ఆగ్రోస్, ప్రాథమిక సహకార ఎరువుల దుకాణాల్లో మండల టాస్క్‌ఫోర్స్ బృందం బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా అధికారులు ఈ–పాస్ యంత్రాల నమోదులు, ఎరువుల నిల్వలు,విక్రయ రికార్డులు, బిల్లు బుక్కులు, స్టాక్ వివరాలు తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.రైతులకు విక్రయించే ప్రతి ఎరువుకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, బిల్లుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని దుకాణ యాజమాన్యాలను హెచ్చరించారు. ముఖ్యంగా యూరియా ఎరువులను వ్యవసాయేతర అవసరాలకు విక్రయిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఎరువుల నిల్వలు మరియు విక్రయాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు.రైతులు కూడా ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, ఏవైనా అక్రమాలు గమనించినట్లయితే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు. రైతులకు నాణ్యమైన ఎరువులు అందేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.ఈ తనిఖీల్లో బుగ్గారం వ్యవసాయ అధికారి అక్షిత, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రావు,రెవెన్యూ అధికారి సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



## : హాజరైన మాజీ మంత్రి జీవన్ రెడ్డి,జెడ్పి చైర్పర్సన్ వసంత

రాయికల్, మే 27 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలం లోని రామాజీపేట గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం తో ఘనంగా ముగిశాయి.చివరి రోజున మల్లన్న నాగవెల్లి,అగ్ని గుండాల ప్రవేశం కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా శివసత్తులు,భక్తులు అగ్ని గుండాల గుండా దాటి తమ మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం నాగవెల్లి పట్నాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమంనకు హాజరైనా భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంనకు మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి,జడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్,గ్రామ మాజీ సర్పంచ్ వాసరి రవి యాదవ్,ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కుల మలాఒడ్డి యాదవ్,వేల్పుల చిన్న నర్సయ్య,సభ్యులు గోనె విష్ణు,మర్రి తిరుపతి,గంగారెడ్డి, బుచన్న,కమలాకర్,రాజు, వేణు, రాజం ,లింగన్న, మల్లేశం,మహేష్,నరేందర్, సంగ మోహన్ ,వివిధ గ్రామాల నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మన్నెగూడెంలో గాలివాన బీభత్సం ఇల్లు ధ్వంసం



భీమారం, మే 27 ( ప్రజాజ్యోతి ) భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి వీచిన భారీ గాలివాన పలు కుటుంబాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. గ్రామానికి చెందిన బొబ్బల హారికకు చెందిన రేకుల ఇల్లు గాలివాన ధాటికి పూర్తిగా ధ్వంసమై కుటుంబం నిరాశ్రయులైంది. ఇంటి రేకులు ఎగిరిపోవడంతో ఇంట్లోని సామగ్రి కూడా దెబ్బతిన్నది. అలాగే బొబ్బల రాములు, తోగిటి హన్మాండ్లు ఇళ్ల ముందు ఏర్పాటు చేసిన రేకుల షెడ్లు కూడా పూర్తిగా కొట్టుకుపోయాయి. ఈ ఘటనలో రాములు మరియు ఆయన భార్యకు స్వల్ప గాయాలు కావడంతో గ్రామస్థులు వెంటనే సహాయం అందించారు. ఒక్కసారిగా సంభవించిన ఈ ప్రకృతి విపత్తుతో బాధిత కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురయ్యాయి. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు కావడంతో ప్రస్తుతం వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం స్పందించి నష్టం అంచనా వేసి తక్షణ సహాయం అందించాలని బాధితులు కోరుతున్నారు. అలాగే అధికారులు గ్రామాన్ని సందర్శించి పరిహారం మంజూరు చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

